# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకా నగర్ ప్రభుత్వ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ %డ% చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు,స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని,పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు. ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో చేయూత... సీఎం సహాయనిధి

## నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జులై 1(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ సిహెచ్. శ్రీనివాసా రావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/- (రెండు లక్షల యాభై వెల రూపాయలు ) %జవీ=ఖీ - గాజ% మంజూరి పత్రాలను శ్రీనివాసా రావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, దూసకంటి పద్మ రావు, గోపాల్ యాదవ్, సంజీవ రెడ్డి, అంజాద్, నర్సింగ్ రావు, ఎండీ . షకీల్ ఉద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత

## బిజెపి నాయకుడు ఏనుగుల తిరుపతి

కంటోన్మెంట్, జులై 1 (వాయిస్ టుడే ప్రతినిధి) ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ మానస సరోవర హైట్స్ కాలనీలోని పలు సమస్యలపై కంటెస్టెడ్ కార్పొరేటర్ బిజెపి సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి కాలనీవాసులతో కలిసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిశారు.. ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లోని సమస్యలపై స్థానిక పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ ను కలిసి పలు సమస్యలతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేగా వెంటనే ఎంపీ ఈటల రాజేందర్ జోనల్ కమిషనర్ కు తన లెటర్ ద్వారా డివిజన్ లోని పలు సమస్య లను పరిష్కరించాలని సమాచారాన్ని అందించినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగుల తిరుపతి కాలనీవాసులతో కలిసి జోనల్ కమిషనర్ ను సంప్రదించి డివిజన్లో రోడ్లు,మరియు వీధి దీపాలు,డంపింగ్ యార్డ్, స్ట్రీట్ డాగ్స్ వంటి సమస్యలను వివరించి పరిష్కరించాలని జోనల్ కమిషనర్ ను కోరినట్టు తెలిపారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన వినతి పత్రాన్ని జోనల్ కమిషనర్ కు అందజేశామని తెలిపారు. వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ డివిజన్ లోని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ ముకుంద మరియు కాలనీవాసులు బిజెపి నాయకులు రమేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బర్కత్‌పుర శ్రీ చైతన్యలో గ్రీన్ ఇండియా మిషన్

## ప్రారంభించిన ఆంబర్‌పేట శాసనసభ్యులు కాలేరు వెంకటేష్



హైదరాబాద్:- జులై 01 (వాయిస్ టుడే ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంగళవారం రోజు బర్కత్పురా లోని శ్రీ చైతన్య పాఠశాల లో హరిత భారత్ - సమృద్ధి భారత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంబర్‌పేట శాసన సభ్యులు కాలేరు వెంకటేష్ పాల్గొని స్వయంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈతరం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గూర్చి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే, ప్రపంచం మనగడ కొనసాగుతుందన్నారుదీంట్లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు మెలకువ మాత్రమే కాదు, ఒక బాధ్యత అనే నినాదం తో శ్రీ చైతన్య పాఠశాల, బర్కత్ పుర శాఖ లో గ్రీన్ ఇండియా మిషన్ మొక్కల నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పచ్చదనం పెంపొందించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటిన ఈ కార్యక్రమం విద్యార్థులలో పర్యావరణం పట్ల చైతన్యం కలిగించింది. ఈ కార్యక్రమంలో ఎ.జి.ఎం. మొఘల్ నూర్, మొహమ్మద్ అలీ, ఆర్.ఐ మల్లికార్జున నాయుడు, రాజేంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ రుబీనా, డీన్ రమేశ్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన సునీత

## మూసాపేట్ సర్కిల్ సీనియర్ అసిస్టెంట్ సునీత ఆస్తి మ్యూటేషన్‌కు లంచం డిమాండ్

## రూ.30, 000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు




కూకట్ పల్లి, జులై 1(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట సర్కిల్ సీనియర్ అసిస్టెంట్ సునీత మంగళవారం లంచం తీసుకుంటూ ఓ ప్రభుత్వ అధికారి అవినీతి నిరోధక శాఖ (ACB) చేతికి చిక్కిన ఘటన కూకట్‌పల్లి జోనల్ పరిధిలోని మూసాపేట సర్కిల్ లో చోటు చేసుకుంది. ఏసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఓ వ్యక్తి తన ఆస్తి మ్యుటేషన్ నిమిత్తం మూసాపేట సర్కిల్ ఆస్తి పన్ను విభాగంలోని సీనియర్ అసిస్టెంట్ సునీతను సంప్రదించాడు. ఆమె ఆస్తి మ్యుటేషన్ పత్రాలు ఇచ్చేందుకు బాధితుడి నుండి రూ.80 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా అతను ఆమెను బ్రతిమిలాడటంతో రూ.30 వేల రూపాయలకు తగ్గేది లేదంటూ తెగేసి చెప్పింది. ఆమె వేధింపులు తట్టుకోలేక బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించగా ఈ మంగళవారం మధ్యాహ్నం సునీతకు బాధితుడు డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఆమె నుండి రూ.30 వేల రూపాయలు, బాధితుడి ఫైల్ స్వాధీనం చేసుకుని ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారని అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ శ్రీధర్ తెలిపారు.



# ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం

హైదరాబాద్‌బీ జులై 1(వాయిస్ టుడే) : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం, అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ నేతృత్వములో మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరమ్, పటేల్ యూత్ ఫోర్స్ నాయకులు దాదె వెంకట్ పటేల్, బాలరాజు పటేల్, సాయి పటేల్ తదితరులు కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో మున్నూరు కాపులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని, అన్నదాతలుగా, గతంలో గ్రామాధికారులుగా (పోలీస్ పటేల్, మాలి పటేల్) విశేష సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. తెలంగాణలోని అనేక జిల్లాలలో పటేల్ గా పిలువబడుతున్న మున్నూరు కాపులను ప్రభుత్వం గెజిట్ ద్వారా అధికారికంగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయించాల్సిందిగా ఎంపీ వద్దిరాజును కోరుతూ వినతిపత్రం సమర్పించారు.



# ప్రజల సమస్యలు నా సమస్యలే.. నియోజకవర్గ సమగ్ర అభివృద్దే నా ప్రధమ కర్తవ్యం

## - ఎమ్మెల్యే కె.పి. వివేకానంద

కుత్బుల్లాపూర్ జులై 1(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం, వెంటనే పరిష్కారం అందించడం లక్ష్యంగా ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద ప్రతీరోజు ఉదయం తన నివాసంలో ప్రజలకు అందుబాటులో వుంటూ వారితో ముఖా-ముఖి కార్యక్రమం నిర్వహిస్తారు.

ఇందులో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు పాల్గొని డ్రైనేజ్, రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, హౌసింగ్, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలు ఎమ్మెల్యే వివరించారు. ప్రతీ ఒక్కరి ఫిర్యాదును శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులను టెలిఫోన్ ద్వారా సంప్రదించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "ప్రజల సమస్యలు నా సమస్యలే. ప్రతి ఒక్కరు నన్ను నమ్మి వచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత. నేను ప్రజల అభిప్రాయాలను శ్రద్ధగా విని, వారితో కలిసి సమస్యలకు శాశ్వత పరిష్కారాల కోసం కృషి చేస్తాను." అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువత, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళా అధ్యక్షురాలిగా మైలారం పద్మ నాయీ నియామకం

## పత్రాన్ని అందజేసిన హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జులై 1(వాయిస్ టుడే) ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళ విభాగ అధ్యక్షురాలిగా శ్రీమతి మైలారం పద్మ నాయీ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యే, ప్రజా నాయకుడు శ్రీ కె.పి.వివేకానంద్ చేతుల మీదుగా ఆమెకు నియామక పత్రం అందజేయబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి సంఘం అభివృద్ధికి మరియు తోటి మహిళల సాధికారత కోసం కృషి చేసి సంఘంలో మరియు సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయీ, ప్రధాన కార్యదర్శి వి.ఎస్.ఆర్. వెంకట్ నాయీ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ జె.రవీందర్ నాయీ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ, కోటి నాయీ, షాపూర్ నగర్ నరేష్ నాయీ, నరేందర్ నాయీ, సిహెచ్. వెంకటేష్ నాయీ మరియు దుండిగల్ మండలంలోని బోరంపేట నుండి మాజీ ప్రధాన కార్యదర్శి రాజు నాయీ, బోరంపేట శ్రీను నాయీ, స్వామి నాయీ, కార్తీక్ నాయీ, పోచంపల్లి సతీష్ నాయీ, మల్లంపేట్ చింటూ నాయీ, శివకుమార్ నాయీ, దత్తాత్రేయ, మురళి నాయీ సహా సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.



# ప్రజా సమస్యల పరిష్కారామే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ జులై 1(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే బోనాల పండుగ వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం

జూబ్లీహిల్స్ జులై 01 (వాయిస్ టుడే): మంగళవారం రోజు బల్కంపేట్ శ్రీశ్రీశ్రీ. ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది... ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు బరిగల జ్ఞానేశ్వర్, పులి రామ్, బడుగు సతీష్, బిక్షపతి గౌడ్, మునుస్వామి తదితరులు అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు దీవెనలు తీసుకున్నారు.



# బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం

**మృతులకు రూ. కోటి నష్ట పరిహారం కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ఇప్పిస్తాం అని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు..**

**నీలం మధు ముదిరాజ్..**

**ఘటనా స్థలం సిగాచీ పరిశ్రమను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు..**

**ధ్రువ ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ..**

**చనిపోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సీఎం మంత్రులు..**




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : సిగాచీ పరిశ్రమలో బాధితులైన ప్రతి కుటుంబానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజా నరసింహ, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు లతో కలసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారాన్ని కంపెనీ యాజమాన్యం ద్వారా అందించడంతో పాటు క్షతగాత్రులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. ఇందిరమ్మ పాలనను తలపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ కష్టాలలో తోడు నిలుస్తూ ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసి చైర్మన్, డీసీసీ అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి, చైర్మన్ ఎంఎ ఫహీం, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మెదక్ ఇంచార్జ్ ముజాహిద్, వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్, పటాన్చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు ,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 4న నగరానికి ఖర్గె రాక.. భారీ ఏర్పాట్లపై గాంధీభవన్‌లో సమావేశం

### సన్నాహక సమావేశానికి హాజరైన పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గె ఈనెల 4న నగరానికి రానున్నారు. జై బాపు, జై భీం,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా వార్డు, గ్రామ కమిటీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం జరుగనుంది. నగరంలో జరగబోయే ఆత్మీయ సమ్మేళనం, బహిరంగ సభకు ఖర్గె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.జాతీయ అధ్యక్షులు తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా మంగళవారం గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మేడ్చల్ మల్కాజిగిరి ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను విజయవంతం చేసేందుకు నాయకులకు మహేష్‌కుమార్‌గౌడ్ దిశానిర్దేశం చేశారు. గ్రామ, వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కర్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.



## పేద విద్యార్థులకు అండగా నిలవాలి

తొర్రూరు, జులై 1 వాయిస్ టుడే : పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు బత్తుల యాకయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఆశా భవన్ చిల్డ్రన్ హోమ్ ను సందర్శించి చిన్నారులకు 50 కేజీల బియ్యం, నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకై చిన్న వయసులో ఎలాంటి స్వలాపేక్ష లేకుండా గత 12 సంవత్సరాలుగా అనేక చిన్నారులకు విద్య బుద్ధులు నేర్పించి రెసిడెన్షియల్ పాఠశాలలో చేపించి వారి బంగారు భవిష్యత్తుకై కృషి చేస్తున్న వారికి ప్రతి ఒక్కరూ సందర్శించి వారికి ప్రోత్సహించాలని కోరారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు. విద్యార్థులకు సేవలందిస్తున్న ఆశా భవన్ నిర్వాహకులం కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయంలో నూతన సిసి రోడ్ పనులు శంకుస్థాపన

### - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయంలో నూతన సిసి రోడ్ పనులకు ఇతర మౌలిక సదుపాయాలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం బస్వాపురం భూ నిర్వాసితుల కేటాయించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలో అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇతర జిల్లా అధికారులతో పరిశీలించారు. వారి వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ ,భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పోత్నక్ ప్రమోద్ కుమార్,కూర వెంకటేష్. బర్రె జహంగీర్. తంగేళ్లపల్లి రవి కుమార్, పిన్నం రాజు.పిట్టల బాలరాజ్. మంగ ప్రవీణ్. చిక్కుల వెంకటేష్.ప్రదీప్ సలావుద్దిన్, ఈరపాక నర్సింహా. జగన్. కైరం కొండ వెంక టేష్ వడిచర్ల కృష్ణ యాదవ్ ఆదినారాయణ సోమయ్య సమీర్ అఫ్రోస్ బుర్హాన్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పనులు శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

### - రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఇందిరమ్మ ఇండ్ల పనులు శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిర్ణిత సమయంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాలన్నారు. ఇండ్లకు సంబంధించిన మెటీరియల్ ను తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి ఇండ్ల పనులు చేపట్టాలన్నారు. అనంతరం ప్రభుత్వం జమ చేసిన తదుపరి తిరిగి చెల్లించవచ్చని సూచించారు.ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా లబ్ధిదారులకు సరఫరా అయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.మేస్త్రీ తో మాట్లాడి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.ఎంత తొందరగా పూర్తి చేసుకుంటుంటే ప్రభుత్వం ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు. అనంతరం మందనపల్లి లో ఉన్న రేషన్ దుకాణాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జూన్, జూలై, ఆగస్టు మాసాలకు లబ్ధిదారులకు బియ్యం సరఫరా అయిపోయిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణంలో ఉన్న బియ్యం బస్తాల స్టాక్ ను పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## జీవో 22 ను వెంటనే సవరణ చేయాలి

### మంత్రికి వినతి పత్రం అందజేత

దంతాలపల్లి జులై 01(వాయిస్ టుడే): పశు సంవర్ధక శాఖలో ఉన్నటువంటి డైరీ విద్యార్థులకువెటర్నరీ అర్హత కల్పించాలని డైరీ లైవ్ స్టాక్ మేనేజ్మెంట్ దారి టెక్నాలజీ యూనియన్ అధ్యక్షుడు కర్రె మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు మంత్రి వాకిటి శ్రీహరి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ విలేకరులతో మాట్లాడుతూ గతంలో పశుసంవర్ధక శాఖలో అర్హత ఉండేది కొత్త జీవో 22ను తీసుకొచ్చి గత ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందని,1979 నుండి ఉన్నటువంటి జీవో నెంబర్ 34 లోని అర్హతను తీసివేస్తూ కొత్తగా తీసుకొచ్చిన జీవోను 22 ను వెంటనే సవరించి ఒకేషనల్ డైరీ లైవ్ స్టాక్ మేనేజ్మెంట్ డైరీ టెక్నాలజీ 2022-2025 బ్యాచ్ విద్యార్థులకి వెటర్నరీ కు అర్హత ఇవ్వాలని మంత్రిని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో, వెంకటేశ్వర్లు, కార్తీక్,శేఖర్,అంజనేయులు, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే జీఎంఆర్ ఉదారత.. కొడకంచి అంగన్వాడి కేంద్రానికి లక్ష రూపాయలు

**జిన్నారం ఎస్టి గురుకుల పాఠశాల మౌలిక వసతులకు 87 వేల రూపాయలు..**

**కొర్లకుంట చిత్తారమ్మ ఆలయ నిర్మాణానికి 2 లక్షల రూపాయల విరాళం..**

**త్వరలోనే 28 లక్షల రూపాయల సొంత నిధులతో చిత్తారమ్మ ఆలయ పనులు పూర్తి**

జిన్నారం : పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. జిన్నారం మండలం కొర్లకుంట గ్రామంలో నిర్మిస్తున్న చిత్తారమ్మ దేవాలయానికి గతంలో 26 లక్షల రూపాయల సొంత నిధులు అందించగా.. మిగిలిన పనుల కోసం మంగళవారం మరో రెండు లక్షల రూపాయలు అందించారు. అదే విధంగా.. జిన్నారంలో నిర్మిస్తున్న శివాజీ స్టేడియం బోర్డ్ ఏర్పాటు కోసం 37 వేల రూపాయలు, జిన్నారం పరిధిలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో మంచి నీటి పైపులైన్లు, ఎర్తింగ్ పనుల కోసం 90 వేల రూపాయలను అందించారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచులు జనార్ధన్, శివరాజ్, ఆంజనేయుల సమక్షంలో సంబంధిత ప్రతినిధులకు డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులచే దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తూ పరమత సహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కొడకంచి గ్రామంలో నిర్మిస్తున్న అంగన్వాడి సెంటర్ భవన నిర్మాణ పనులను ప్రతిఘటన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే ఆగస్టు నెలలో వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.




## వార్డు అధికారులందరు ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు సమస్యలు పరిష్కరించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- వార్డు అధికారులందరు ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు సమస్యలు పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. మంగళవారం 100 రోజుల ప్రణాళిక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్స్, సిబ్బందితో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వార్డు ఆఫీసర్స్ ప్రతి రోజు వార్డులలో పర్యటించి వార్డులో ప్రజల సమస్యలు ఎప్పటికపుడు పరిష్కరించాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. బిల్ కలెక్టర్ మరియు వార్డు ఆఫీసర్స్ సమన్వయం చేసుకుంటూ కలిసి వార్డులలో ప్రజలకు అందుబాటులో ఉండవలిసినదిగా ఆదేశించడం జరిగింది. వార్డులలో నీటి సమస్య, లైట్స్, చెత్త ట్రాక్టర్ 2 రోజులకు ఒకసారి వచ్చే విధముగా చూడాలి అని చెప్పడం జరిగిందన్నారు. వర్షా కాలం మొదలవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులలో మురుగు నీరు నిల్వ ఉన్న దగ్గర ఆయిల్స్ బాల్స్ ను ఉపయోగించి శుభ్రత పాటించాలన్నారు. సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ తప్పక నిర్వహించాలన్నారు. వార్డులో ఆర్.పి లు తిరుగుతూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి లబ్ధి దారుల ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ లింగస్వామి, అధికారులు పాల్గొన్నారు.



## బిసి గురుకుల బాలికల హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేస్తున్న కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో బిసి గురుకుల బాలికల హాస్టల్ ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మిక తనిఖీ చేసి, హాస్టల్ లో కిచెన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన మెనూ ప్రకారం వండిన ఆహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థినీ విద్యార్థులకు పెట్టాలన్నారు. హాస్టల్ గదులు వర్షం వచ్చినపుడు కురుస్తున్నాయి అని చెప్పడంతో వెంటనే మరమత్తులు చేయిస్తామని చెప్పారు. హాస్టల్ వచ్చేవారికి రోడ్డు సరిగా లేకపోవడంతో రోడ్డు వేయించాలని విద్యార్థులు కోరడంతో వెంటనే స్థానిక ఎంపీడీఓ తో మాట్లాడి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. 10 వ తరగతి విద్యార్థులు అందరు కూడా ఇప్పటి నుండే బాగా చదువుకోవాలని వార్షిక పరీక్షల్లో. అత్యధిక మార్కులు సాధించిన వారికి సైకిల్ లను బహుమతి గా అందజేస్తానని అన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
బుధవారం, 2 జూలై 2025

## తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా అనపర్తి వీరన్న నియామకం



దంతాలపల్లి జులై 01(వాయిస్ టుడే): మహబూబాబాద్ జిల్లా నూతనంగా తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గా దంతాలపల్లి జర్నలిస్ట్ అనపర్తి విరన్నను ఎన్నికల కమిటీ ఎంపిక చేసారు. .ఈ ఎన్నిక మాలమహానాడు రాష్ట్ర , జిల్లా నాయకత్వం, జర్నలిస్ట్ మాల అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యుల సమక్షంలో జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సందర్బంగా నూతన జిల్లా ఉపాధ్యాక్షులు అనపర్తి వీరన్న మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృత్ణతలు తెలియ చేస్తున్నాన్నారు. ఈ పదవిని బాధ్యతగా స్వీకరించి మాల జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపును తుచా తప్పకుండ పాటిస్తూ జర్నలిస్ట్ ల హక్కులకై పోరాటం చేస్తానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి జర్నలిస్ట్ లకు వచ్చే సంక్షేమ పథకాలను నా తోటి జర్నలిస్ట్ లకు చేరేలాగా నావంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిట్టీమల్ల మహేష్, మాల జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బేతమళ్ళ సహదేవ, గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,కమిటీ సభ్యులు, జాతీయ మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జులై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

తొర్రూరు, జులై 1 వాయిస్ టుడే : జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, అధ్యక్షులు ఒమ బిక్షపతి, టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, సీఐటీయూ మండల కార్యదర్శి జమ్ముల శ్రీను కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూర్ విశ్రాంతి భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం టియుసిఐ జిల్లా నాయకులు అర్వపల్లి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, తదితర డిమాండ్ల సాధన కోసం జాతీయ కార్మిక సంఘాల తో పాటు, రాష్ట్ర కార్మిక సంఘాలు, వివిధ సంస్థలు, ఫెడరేషన్లు జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, ఈ సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నది అన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందని, ముందు తరాల కార్మిక వర్గం పోరాడి రక్త తర్పణ చేసి హక్కులు, చట్టాలు సాధిస్తే, నేడు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాయడానికి పూనుకున్నది అన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ, డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర సరుకుల తదితర ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ సమావేశం లో సిపిఐ నుండి తమ్మెర విస్వేశ్వరరావు, సిపిఐఎం మండల కార్యదర్శి ఎండీ యాకుబ్ లు సంఘీభావం తెలిపారు. రైతు సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మన్, సిపిఐ నుండి పెరబోయిన కిరణ్,సీఐటీయూ వెంకటేశ్వర్లు, రవి, మంగళపల్లి మల్లయ్య, వెంకన్న, టీయుసిఐ నాయకులు గుండాల సోమ నర్సయ్య, మంగళపల్లి రామస్వామి, స్ఫూర్తి భవన నిర్మాణ సంఘం నుండి గద్దల అంజయ్య, సారయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందచేత



తొర్రూర్ , జూలై 1 వాయిస్ టుడే : మంగళవారం స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా మున్సిపల్ లో పరిధిలో నిర్వహిస్తున్న ఎల్లయ్య వెంకన్న తల్లిగారు మంగళపల్లి సోమలక్ష్మి ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది రేపు దశదినకర్మకు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి 25 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్, మహబూబాబాద్ జిల్లా ఖమ్మంపాటి రాంబాబు, యాకయ్య, సూర్యాపేట జిల్లా మల్లెపాక రామాంజులు, పెరుమయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎల్లేష్

కాజీపేట, వాయిస్ టుడే: హన్మకొండ జిల్లా కాజీపేట పట్టణంలో మంగళవారం జరిగిన బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గబ్బెట ఎల్లేష్ ని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకన్నారు. అధ్యక్ష పదవి కాలం ముగిసినందున కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాలన్న కమిటీ నిర్ణయం మేరకు గతం లో అధ్యక్షుడిగా పనిచేసిన ఎల్లేష్ ను తిరిగి ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుని గా మైసరపు సిరిల్ లారెన్స్, ప్రధాన కార్యదర్శిగా కనకం శివకుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ మాట్లాడుతూ గత ఏడాది లాగే ఈసారి కూడా తన మీద నమ్మకం తో తనను తిరిగి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరికీ అన్ని విధాలుగా సహాయక సహకారాలు అందిస్తానని, ప్రతి ఒక్కరికి లేబర్ కార్డులు చేయిస్తానని, కార్మికులందరికి ఇన్స్యూరెన్స్ పాలసీ లు చేయించుకోవాలని ఎల్లేష్ విజ్ఞప్తి చేశారు.



# జులై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జులై 1: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ,




మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0–5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లా వాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



## వైద్యులసేవలను ప్రజలు అందిపుచ్చుకోవాలి

తొర్రూరు, జులై 1 వాయిస్ టుడే : వైద్యుల సేవలను ప్రజలు అందిపుచ్చుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసిన అనంతరం వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం స్థానికులకు అల్పాహారం అందించారు.సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ వైద్యరంగం ఈ విశ్వంలో మహెూన్నతమైన వృత్తి అని, వైద్యో నారాయణో హరి అనే నానుడి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. వైద్యుడు కేవలం మందులు ఇవ్వడం మాత్రమే కాకుండా... రోగితో సత్సంబంధాలు నెరిపి కొండంత ధైర్యం అందిస్తాడని గుర్తు చేశారు. అనారోగ్య సమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి... స్వస్థత కలిగించేందుకు ప్రతి వైద్యుడు ప్రయత్నిస్తాడన్నారు.సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నాగవాణి మాట్లాడుతూ క్లిష్టమైన అనారోగ్య సమస్యలతో ఉన్న రోగులకు సైతం పునర్జన్మ ఇచ్చేందుకు ఆసుపత్రి బల్లపై చిన్నపాటి యుద్ధమే చేస్తారన్నారు.వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిఎల్ టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వి.శారద,జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప,వైద్యులు బి.శంకర్, పంచగిరి గిరిప్రసాద్,అనిల్,కిరణ్ కుమార్, జ్వలిత, మీరాజ్,నందన,ప్రియాంక, శృతి,సోనా, స్వాతి, మహేష్, సబిత,ఫాతిమా,మాధవి, సేవా తరుణ్ ప్రతినిధులు వి.శైలజ, రాజ సుకన్య, ఉమాదేవి,బి.పద్మ, సులోచన, జ్యోతి, సంధ్యారాణి, సబితా తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్‌కు ఘన సన్మానం

కాజీపేట, వాయిస్ టుడే: ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం కాజీపేట లో స్థానికులు డాక్టర్ ను ఘనంగా సన్మానించారు. కాజీపేట కు చెందిన వైద్యులు డాక్టర్ ప్రభాకర్ గత 12సంవత్సరాలుగా నిరుపేదలకు ఉచిత వైద్యం చేస్తున్నారు. అంతేకాకుండా తన వద్దకు అనారోగ్యంతో వచ్చే పేషంట్లకు మానసికంగా ధైర్యం చెబుతూ వారికి భరోసా కల్పిస్తారు. అనారోగ్యంతో భాధపడుతున్న వృద్ధులకు నేరుగా ఇంటికి వెళ్లి వారిని పరీక్షించి గుండె ధైర్యం చెబుతారు. ఇలా డాక్టర్ ప్రభాకర్ సేవలను గుర్తించిన స్థానికులు డాక్టర్స్ డే సందర్భంగా ఆయనను శాలువాతో కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట వాసులు పసునూరి మనోహర్, కటుకూరి కిషోర్, సందెల విజయ్, బరిగెల వినయ్,రేణుకుంట్ల మహేష్, వస్కుల శ్రీనివాస్, నిమ్మ చింటూ, కంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 9వ వార్డులో వన మహెూత్సవ కార్యక్రమం ఏర్పాటు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పురపాలక సంఘం కమిషనర్ టి మల్లికార్జున్ గౌడ్

వాయిస్ టుడే ప్రతినిధి జూలై 1 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ పట్టణంలో 100 రోజుల కార్యక్రమాల కార్యచరణలో భాగంగా 9 వ వార్డులో ఆరేపల్లి చౌరస్తా వద్ద వన మహెూత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ కమిషనర్ టీ.మల్లికార్జున్ గారు హాజరు కావడం జరిగింది. కమిషనర్ మాజీ 9 వ వార్డ్ కౌన్సిలర్ మ్యాదరబోయిన శ్రీనివాస్ గారు ,వార్డ్ ప్రజలతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు సాంబ రాజు,శ్రీకాంత్, వీరయ్య సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు,జవాన్ ప్రభాకర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## చిరుధాన్యాల సాగులో మెళకువలపై వీడియో కాన్ఫరెన్స్



కోదాడ ,జులై 1 (వాయిస్ టుడే ప్రతినిది): సూర్యాపేట జిల్లా,నడిగూడెం మండలం సిరిపురం క్లస్టర్ రైతు వేదిక నందు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ఖరీఫ్‌లో చిరు ధాన్యాల సాగుబడి మెళకువలు,పశు పోషణ–సంరక్షణ, కొబ్బరి తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు.అనుభవజ్ఞులైన రైతులు తమ అనుభవాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ కె.రేణుక,రైతులు పాల్గొన్నారు.



## రామచంద్రరావును సన్మానించిన కోదాడ బిజెపి నేతలు

కోదాడ : జూలై 1(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా, కోదాడ రూరల్ మండలం నల్లబండగూడెం వాసి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన రామచంద్రరావును, సన్మానిస్తున్న కోదాడ బిజెపి నాయకులు నూనె సులోచన, కనగాల నారాయణరావు, తదితరులు పాల్గొని, రామచంద్రరావు ను సన్మానించారు.



## దేవుడు జన్మనిస్తే డాక్టర్ పునర్జన్మని ఇస్తాడు

### హుస్నాబాద్ పట్టణంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

### ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించిన హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్

వాయిస్ టుడే ప్రతినిధి జులై 1 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు డాక్టర్స్ డే సందర్భంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్ భవనంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని హుస్నాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించారు ఈ శిబిరంలో దాదాపు అన్ని రకాల డిపార్ట్మెంట్లకు సంబంధించిన డాక్టర్లు హాజరు కావడం జరిగింది ప్రజలు కూడా ఉత్సాహవంతంగా పాల్గొని తమ యొక్క బాధలను డాక్టర్స్ కు వివరించడం జరిగింది దాదాపు 234 మంది పేషెంట్లు వైద్య సేవలు అందుకున్నారు మరియు వారి సమస్యలను తెలుసుకొని తగిన మందులు కూడా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ అక్కుశ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల యొక్క ప్రాణాలకు రక్షణ కవచంగా హుస్నాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ ఉంటుందని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో వైద్యులు ఉంటారని ఈ యొక్క వైద్య శిబిరాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని ప్రజలకు ఉచితంగా వైద్యం అందించేందుకు మా సాయశక్తుల కృషి చేస్తామని అంతేకాకుండా డాక్టర్స్ డే సందర్భంగా ప్రతి ఒక్క వైద్యునికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని వైద్యుడు దేవునితో సమానం కాబట్టి ప్రజల యొక్క ప్రాణాలు కాపాడడంలో నిరంతరం కృషి చేయాలని మన ప్రాంతం మారుమూల ప్రాంతం కాబట్టి హుస్నాబాద్ పట్టణంలో ఇంకా వైద్య సేవలు విస్తరించే విధంగా ప్రభుత్వ సహకారంతో అనేక సేవలందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సప్త ఋషి డాక్టర్ ధర్మ డాక్టర్ రాజ్యలక్ష్మి డాక్టర్ విజయలక్ష్మి డాక్టర్ శ్రీనివాస్ మరియు వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్

హుజూర్ నగర్ జూలై 01 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ గోవిందపురంలో ఏఐటీయూసీ అనుబంధం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల జులై 9 వ తారీఖున తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ.కార్మికులు సమ్మె చేసే హక్కును కాలరాస్తూ 8 గంటలు పని విధానాన్ని తీసివేసి 12 గంటలకు పెంచుతూ పోరాటాల




ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలు రద్దు చేస్తూ పూర్తిగా యజమాన్యాలకు సహకరిస్తూ చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోళ్ల తీసుకురావడం ద్వారా కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుంది అని 9 వాతారీఖున జరిగే సార్వత్రిక సమ్మె విజయాంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రసాదు మండల అధ్యక్షులు ముదుసు పాపారావు బొప్పన రాజు మెండెం రాము లక్కుల్ల నరేష్ దాసరి ధనమూర్తి తెల్లమల్ల మధు గంపల కొండలు విటిమల్ల మట్టయ్య తుమ్మకోమా నాంజి కామల్ల సుందర్రావు దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లను పరిశీలించిన వైస్ ఛాన్సర్ ఉమేష్ కుమార్

## విద్యార్థులు SVCE కోడ్ ద్వారా కళాశాలను ఎంపిక చేసుకోవాలి ప్రిన్సిపల్ తిరుపతిరెడ్డి

## హుస్నాబాద్ చుట్టుపక్కల ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



వాయిస్ టుడే ప్రతినిధి జూలై 2 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం ఈ ప్రాంతంలో గతంలో విద్యాసంస్థలు ఎప్పుడు రాలేదు కానీ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయబడింది అయితే గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం క్లాస్ నిర్వహించేందుకు అక్కడ ఏర్పాట్లపై పరిశీలించేందుకు వైస్ ఛాన్సర్ ఉమేష్ కుమార్ రిజిస్టర్ మరియు ప్రిన్సిపల్ మరియు సిబ్బంది ఈరోజు కళాశాలను సందర్శించి ఏర్పాట్లు మరియు పిల్లలకు అన్ని సౌకర్యాలు ఉండేలా అవకాశాలను ఏర్పరిచే విధంగా కార్యక్రమాలు చేపట్టారు అయితే ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో కరీంనగర్ కు లా కాలేజ్ మరియు హుస్నాబాద్ కు ఇంజనీరింగ్ కళాశాల జీవో నెంబర్ 18 2024 ద్వారా ఇంజనీరింగ్ కళాశాలను సాంక్షన్ చేశారని అయితే మొదటి సంవత్సరం క్లాసులను నిర్వహించేందుకు వీలుగా పాలిటెక్నిక్ కళాశాల మొదటి అంతస్తు భవనంలో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా నిర్వహించేందుకు దాదాపు ఏర్పాట్లు పూర్తయ్యాయని చుట్టుపక్కల ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులు %ంజఎవ% అనే కోడ్ ని ఉపయోగించి కళాశాలను ఎంపిక చేసుకోవాలని ప్రభుత్వ నిర్ణయించిన తీసి ప్రకారం విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందిస్తామని మంచి బోధనా సిబ్బందిని నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అభ్యసించే విధంగా చేసి రాబోయే కాలంలో ఐటీ హబ్ గా హుస్నాబాద్ ప్రాంతాన్ని తయారు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు అంతేకాకుండా కళాశాలలో 54 మందిని బోధన సిబ్బందిని నియమించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని 33 మంది బోధనేతర సిబ్బంది మొత్తం కలిపి 87 మందిని నియమించినట్టుగా తెలిపారు అంతేకాకుండా కళాశాలలో నాలుగు కోర్సులు అందుబాటులో ఉన్నట్టుగా తెలిపారు అందులో సిఎస్సి ఈసీఈ ఐటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని మొత్తం 240 సీట్లు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని వారు మన కళాశాల ఎంపిక చేసుకొని ప్రభుత్వం చేసిన ఫీజును మాత్రమే చెల్లించి నాణ్యమైన విద్యను అభ్యసించాలని తెలియజేశారు అంతేకాకుండా మహాసముద్రం గండి ప్రాంతంలో దాదాపు 35 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని ఈ కొద్ది రోజుల్లో భవన నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వచ్చే సంవత్సరం వరకు నూతన భవన నిర్మితమవుతుందని దానికోసం ప్రభుత్వం 29 కోట్ల రూపాయలను సాంక్షన్ చేసిందని సందర్భంగా తెలియజేశారు అంతేకాకుండా కౌన్సిలింగ్ షెడ్యూల్ కూడా విడుదల చేశారు మొదటి విడత కౌన్సిలింగ్ ను 28 నుంచి జూలై 7 వరకు విద్యార్థులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆరవ తేదీ నుంచి పదవ తేదీ వరకు ఆప్షన్ల ఎంపిక ఉంటుందని 13 జూలై నుండి కౌన్సిలింగ్ జరుగుతుందని తెలిపారు. రెండో కౌన్సిలింగ్ 14 15 నుంచి ఆప్షన్లు మార్చుకొని 18 సీట్ల కేటాయింపు 18 నుంచి 22 వరకు సెల్ఫ్ రిపోర్టు జరుగుతుందని తెలిపారు అంతేకాకుండా సెకండ్ కౌన్సిలింగ్ 25 జూలై నుంచి 26 జూలై వరకు ధ్రువపత్రాల పరిశీలన 26 27 ఆప్షన్ల ఎంపిక ముప్పయిన సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలియజేశారు 31న ఫిజికల్ రిపోర్ట్ ఉంటుందని ఆగస్టు 20న సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు మూడవ విడత కౌన్సిలింగ్ లో భాగంగా ఐదు ఆగస్టు నుంచి ఆరు వరకు ధ్రోపత్రాల పరిశీలన జరుగుతుందని మరియు ఆప్షన్ లో ఎంపిక జరుగుతుందని పదన సీట్ల కేటాయింపు 10 11 12 తేదీలలో సెల్ఫ్ రిపోర్ట్ జరుగుతుందని తెలిపారు హుస్నాబాద్ ప్రాంతంలో దాదాపు పేద విద్యార్థులు ఎక్కువగా ఉంటారని ఈ అవకాశాన్ని వినియోగం చేసుకోవాలని కళాశాలను అభివృద్ధి పథంలో తీసుకపోవడానికి ఎల్లవేళలా మేము అందుబాటులో ఉంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో వచ్చే సంవత్సరం హాస్టల్ ను కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు అంతేకాకుండా కొద్ది రోజుల్లో కళాశాలకు తగిన ఫర్నిచర్ ఇతర సదుపాయాలన్నీ సమకూర్చి కాలేజీని ప్రగతి పథంలో నడిపించేందుకు మేము కృషి చేస్తామని కళాశాల భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఒక హైటీ హబ్ గా మారి అనేక మంది విద్యార్థులకు ఉద్యోగ కల్పన దిశగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది మరియు శాతవాహన యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.



# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

## ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-01 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి గ్రామంలో, శివారు గ్రామం గాంధీనగర్ లో మంగళవారం ఇందిర ఇండ్లకు ముగ్గుల పోశారు.ముప్పై మూడు లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు, మహిళ భవనం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అలాగే, నరసయ్య పల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన సభలో నరసయ్య పల్లి, శివారు గ్రామం గాంధీనగర్, బొంతకుంటపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్స్ ను అందజేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం,ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి పది లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు ఐదు వందల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్లు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. పద్దెనిమిది గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బషీరుద్దీన్, ఎంపీడీఓ దివ్య దర్శన్ రావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ,దానాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, జూపెల్లి తిరుమల్ రావు,పన్నాల రాములు,వేగోళం అబ్బయ్య గౌడ్, సందీప్ రావు బ్లమూరి వెంకటరమణ రావు, బుచ్చి రెడ్డి, కొమురయ్య, అమిరి శెట్టి రాజలింగం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్‌లో జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ వైద్యులకు ఘన సన్మానం




హుజూర్నగర్ జూలై01 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయవైద్యుల దినోత్సవ సందర్భంగా వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ హుజూర్ నగర్ వారి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ లో వైద్యుల దినోత్సవ సందర్భంగా పది మంది ప్రభుత్వ వైద్యులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ రవి డాక్టర్ సతీష్ రెడ్డి డాక్టర్ అమృత్ డాక్టర్ వనజ డాక్టర్ శేఖర్ డాక్టర్ జాన్మమ్మద్ కు సన్మానం చేయటం జరిగింది. అదేవిధంగా హుజుర్ నగర్ గాంధీ హాస్పటల్ నందు డాక్టర్ కామిశెట్టి సతీష్ కుమార్ డాక్టర్ ని యాజమాన్యం వల్లాపుదాసు కృష్ణ గౌడ్ అబ్బీమల్ల కోటి విజయ్ కుమార్ మరియు వాసవి క్లబ్ కలిసి సన్మానం చేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు సెక్రటరీ వీరవెల్లి కొండలు వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు నిత్యశ్రీ గీత వరలక్ష్మి గోపి ప్రవీణ్ సతీష్ దయాకర్ నరసింహారావు నానీ కొండలరావు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



హుజూర్ నగర్ జులై 01 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్నగర్ పట్టణంలోని రెండో వార్డ్ మల్లన్న నగర్ కు చెందిన జక్కుల నవ్య, షేక్ హుస్సేన్ బి, అనారోగ్య కారణాలవల్ల ఆసుపత్రిలో చేరగా వారికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 50 వేల రూపాయల చెక్కు లబ్ధిదారులకు హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ చేతుల మీదుగా అందించడం జరిగింది.

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యులకు ఘన సన్మానం



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జూలై-01 వాయిస్ టుడే: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు క్లబ్ ప్రతినిధులు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, భారతరత్న, ప్రఖ్యాత డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జూలై ఒకటవ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు వైద్యులు చికిత్స చేసి పునర్జన్మని ఇస్తారని, రోగాలను నియంత్రించడమే కాకుండా సకాలంలో వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స చేస్తారని, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించి, వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కల్పిస్తారని, రోగులకు శారీరకంగా, మానసికంగా స్వాంతన కలిగించి చక్కని ఆరోగ్యకరమైన సమాజాన్ని దేశానికి అందించడంలో వైద్యుల అసమాన, అద్వితీయమైన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ, మా సేవల్ని గుర్తించి సన్మానించినందుకు లయన్స్ క్లబ్బును అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో "జాతీయ చార్టెడ్ అకౌంటెంట్ డే" ను పురస్కరించుకొని ఇద్దరు చార్టెడ్ అకౌంటెంట్లు కోమాకుల ఆదిత్య, కొక్కుల శ్రీనివాస్ లను అలాగే జాతీయ తపాలా కార్మికుల దినోత్సవం" సందర్భంగా తపాలా కార్మికుడు గుర్రం శ్రీనివాస్ గౌడ్ లకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

అనంతరం లయన్స్ మూడు వందల ఇరవై జి జిల్లా దశాబ్ది ఉత్సవ వేడుకలను కేకు కట్ చేసి క్లబ్ సభ్యులందరూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు గజభీంకర్ జగన్, దీకొండ భూమేష్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, రాయల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో జాతీయ డాక్టర్ల దినోత్సవ వేడుకలు-2025

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 1: కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో మంగళ వారం నాడు జాతీయ డాక్టర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బీసీ రాయ్ అందించిన వైద్య సేవలను గుర్తించిన ప్రభుత్వం 1991 నుండి ప్రతి ఏడాది జులై 1వ తేదీ ని డాక్టర్స్ డే గా జరుపుకుంటున్నామని తెలియజేశారు. 'వైద్యో నారాయణో హరి' అన్నది భారతీయ సంస్కృతి అని, ప్రాణం పోసేది బ్రహ్మ అయితే పునర్జన్మ నిచ్చేది వైద్యులు.. అని అన్నారు. వైద్యుడు దేవుడితో సమానం అని కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తర్వాత దేవుడిగా భావించేది వైద్యుడినే అని పునరుద్ఘాటించారు. రోగికి ప్రమాదకరంగా ఉంటే ఏ సమయమైనా ఆస్పత్రికి చేరుకొని చికిత్స అందిస్తున్నందుకు సింగరేణి డాక్టర్లను అభినందించారు. సింగరేణి సంస్థ కార్మికుల మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, సింగరేణి యాజమాన్యం ఎక్కడా కూడా ఖర్చుకు వెనుకాడక అత్యుత్తమ రీతిలో వైద్యం, పౌష్టికాహారం అందిస్తుందని, కార్మికులు వారి కుటుంబ సభ్యులు త్వరితగతిన కోలుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తుందని తెలియజేశారు. సింగరేణి వ్యాప్తముగా అన్ని ఆసుపత్రులలో లో అన్ని రకాల సౌకర్యాలనుమెరుగుపరచుకున్నామని స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించుకున్నామని కావున సాధ్యమైనంత మేరకు రిఫరల్స్ ను తగ్గిస్తూ, కార్మికులకు మెరుగైన వైద్యాన్ని మన దగ్గరే అంధించాలని తెలిపారు. మందుల కొరతను కూడా తగ్గించామని తెలిపారు.

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్లు అందరూ పతిజ్ఞ చేశారు. అనంతరం ఉత్తమ సేవలందించిన డాక్టర్స్ మాలతి, టి ఆనంద్ సుధాకర్, ఆర్.కృష్ణ మూర్తి, హనుమంత రావు, జేవీ.రవి కుమార్ ఎస్.శ్రీనివాస రెడ్డి కు ప్రశంషా పత్రాలను అందజేశారు. అనంతరం సింగరేణి ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు అందరూ కలిసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, ఏసిఎంఓ లు ఎం.ఉష, జి.సునీల, గైనకాలజిస్ట్ మాలతి, డివై.పిఎం పి బొశ్వంత్ అవినాష్, ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



# కవయిత్రి ఇంజపూరి వసంతం జాతీయ గజల్ పురస్కారం

## పురస్కారం అందించిన విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి

వాయిస్ టుడే ప్రతినిధి జులై 2హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత్రి ఇంజపురి వసంత కు విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్ వారి నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో నిర్వహించిన జాతీయ పురస్కార సభలో ఇంజపురి వసంత కు జాతీయ గజల్ పురస్కారం అందజేశారు.ఈ పురస్కారాన్ని చైర్మెన్ విజయలక్ష్మి పండిట్, కార్యదర్శి కళా రత్న బిక్కి కృష్ణ చేతులమీదుగా ఇంజపురి వసంత కు జాతీయ అవార్డుతో సన్మానించారు.ఈ అవార్డు సాధించడం పట్ల తెలంగాణ సాహితీవేత్తలు ఇంజపురి వసంతకు అభినందనలు తెలియజేశారు.



# జిల్లా విద్యాధికారిచే పాఠ్య పుస్తకాలు, పంపిణి

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-01 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామంలో గత పద్నాలుగు సంవత్సరాల క్రితం మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గత నెల ఇరవై నాలుగవ తేదిన ప్రారంభించారు. విద్యార్థులు సైతం పెద్ద సంఖ్యలో పాఠశాలకు హాజరు అవుతున్నారు.మూత పడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన అనంతరం జిల్లా విద్యాధికారి రెండవ సారి మంచిరామి పాఠశాలను సందర్శించి మంగళవారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్ ఉచిత యునిఫార్మ్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాధవి, మాట్లాడుతూ బడి ఈడు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, విద్యా ప్రమాణాలు పెంచాలని, ఉపాధ్యాయులు సమయ పాలనా పాటించాలని, మధ్యాహ్న భోజనం ను విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాలని కోరారు. మంచిరామి గ్రామానికి చెందిన విద్యార్థి బుక్ స్టాల్ యజమాని వీర శ్రీనివాస్ విద్యార్థులందరికీ సరిపోయే సుమారు ఐదు వేల రూపాయలు విలువ గల నోట్ బుక్స్ ను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య , పెద్దపల్లి మండల విద్యాధికారి టి, సురేందర్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు వి, శ్యామ్ కుమార్,బి శిరీష, విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..